# కూకట్ పల్లి నూతన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా జి. తిమ్మప్ప బాధ్యతలు



**కూకట్ పల్లి, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నూతన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా జి. తిమ్మప్ప బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ముత్తు యాదవ్ రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ కు బదిలయ్యారు. ఆయన స్థానంలో ఆల్వాల్ పోలీస్ స్టేషన్లో డిఐగా విధులు నిర్వహిస్తున్న తిమ్మప్ప కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ తిమ్మప్ప మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తా అని తెలిపారు.

2లో..

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 13 డిసెంబర్ 2025
www.prajajyothinews.com




## ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

## తలకొండపల్లిలో 32 సర్పంచ్ స్థానాలకు 3 ఏకగ్రీవం 29 సర్పంచ్ స్థానాలకు 85 మంది అభ్యర్థులు బరిలో

## 272 వార్డు స్థానాలకు 49 వార్డులు ఏకగ్రీవం

## 223 స్థానాలలో 567 మంది వార్డు సభ్యులుగా బరిలో

# సర్వం...సిద్ధం



తలకొండపల్లి డిసెంబరు 12 (ప్రజాజ్యోతి): ఎల్లుండి జరగబోయే రెండోదశ ఎన్నికల పోలింగ్లో భాగంగా తలకొండపల్లి మండలంలో 32 గ్రామపంచాయతీలో జరిగే స్థానిక ఎన్నికల్లో భాగంగా 3 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 29 స్థానాలకు 85 మంది సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో నిలిచారు. మండలంలోని 272 వార్డు సభ్యుల స్థానాలకు 49 వార్డులు ఏకగ్రీవం కాగా 223 వార్డు సభ్యుల స్థానాలకు 567 మంది వార్డు సభ్యులుగా పోటీలో నిలిచారు. ఎల్లుండి జరగబోయే పోలింగ్లో సర్పంచుల స్థానాల్లో,వార్డులలో గెలిచేది ఎవరో నిలిచేదెవరో ఆసక్తిగా నెలకొంది.ఎవరికివారు వారి వ్యూహాత్మక చర్యలతో ఓటర్లను ఆకాంక్షించే పనిలో పడ్డారు. తలకొండపల్లి మండలంలో జరుగుతున్న ఈ ఆసక్తికర సర్పంచ్,వార్డుల స్థానాలలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ఎన్ని స్థానాలు కైవసం చేసుకుంటుందని సందిగ్ధం ప్రజల్లో అత్యంత ఆశా వాదాన్ని రేకెత్తిస్తుంది.కొన్ని గ్రామాలలో ఊహించని రీతిలో అను

వివరాలు 8లో..

## 2025లో ప్రజాదరణ పొందిన సినిమాలు, సీరీస్-25 లను ప్రకటించిన ఐఎండిబి




హైదరాబాద్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) : సినిమాలు, టివి, సెలెబ్రెటీల గురించి సమాచారం కొరకు ప్రపంచంలో పేరుగాంచిన, ప్రామాణికమైన మూలము, ఐఎండిబి-25లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఐఎండిబి వినియోగదారులలో ఆదరణ పొందిన 10 భారతీయ సినిమాలు, 10 సీరీస్ లను

వివరాలు 8లో..

## శంషాబాద్ ను చార్మినార్ జోన్ లో కలపొద్దు

వివరాలు 7లో..



## ఎల్బీనగర్ నియోజకవర్గమంటే సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక అభిమానం

- కాంగ్రెస్ హాయంలో అధిక నిధులతో నియోజకవర్గ అభివృద్ధి
- వనస్థలిపురం డివిజన్ లో పర్యటించిన మధుయాష్కి

వివరాలు 2లో..



## అభివృద్ధి పనుల నిధులు కొరకు జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ సతీష్ గౌడ్



**బాలానగర్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతే నగర్ డివిజన్ పరిధిలోని కాలనీ, బస్తీలో మౌలిక వసతుల కొరకు శుక్రవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కలిసి కోటి రూపాయల అంచనాల మేరకు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ కి వినతిపత్రం అందించారు. వెంటనే స్పందించినకమిషనర్ ఈ చిన్న రెడ్డి కి వెంటనే అంచనాలు తయారుచేసి టెండర్ పెట్టమని ఆదేశించారు

## బీసీల 42% రిజర్వేషన్లు పెంచుతూపార్లమెంట్ సమావేశాలలో ఆమోదించాలి

**చలో ఢిల్లీ పోస్టర్ ను ఆవిష్కరించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** జనాభా ధమాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు 42% పెంచాలనే డిమాండుతో ఈ నెల 15 వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా న్యూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి తెలంగాణ బీసీ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వెళ్లనున్న బిసీ మహిళా సంక్షేమ సంఘం సభ్యులకు శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శుభాకాంక్షలు తెలుపుతూ వారి చేతులమీదుగా చలో ఢిల్లీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు 42% పెంచుతూ తెలంగాణ అసెంబ్లీ లో చేసిన చట్టాన్ని ఈ పార్లమెంట్ సమావేశాలలోనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. బిసీలందరు అధిక సంఖ్యలో పాల్గొని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, శ్యామల, రాజేశ్వరి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** నాగోల్ డివిజన్ ఇంద్రప్రస్థ కాలనీ ఫేస్–2 లో బిజెపి సీనియర్ నాయకులు సుర్విరాజు గౌడ్ ఆధ్వర్యంలో వారి నివాసం నందు అయ్యప్ప మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు పల్లె మహేష్ గౌడ్ గురు స్వామి సమక్షంలో జరిగిన ఈ మహా పడిపూజలో సుర్వి మని చరణ్ గౌడ్ తో పాటు 500 మందికి పైగా అయ్యప్ప స్వాములు పాల్గొని హరహరినామ కీర్తనలతో భజనలతో మారు మోగింది. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో భక్తులు పాల్గొని స్వీకరించారు.

# పేద, మధ్య తరగతుల వారికోసమే నిర్మించిన హౌసింగ్ బోర్డు కాలోని 3 ముక్కలా?

**-విడదీయకుండా ఉండేలా జిహెచ్ఎంసి అధికారులు పునరాలోచన చేయాలి**

**- జనసేన నాయకులు కొల్లా శంకర్**

**కూకట్ పల్లి, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** పేద, మధ్య తరగతుల వారికోసమే నిర్మించిన హౌసింగ్ బోర్డు కాలోని కెపిహెచ్బి, బాలాజీనగర్, వసంత్ నగర్ అని మూడు ముక్కలు చేసి విడతీయడం సరికాదని జనసేన నాయకులు కొల్లా శంకర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కొల్లా శంకర్ మాట్లాడుతూ ఇప్పటికే వాటర్, డ్రేనేజ్, ట్రాపిక్, అక్రమ కట్టడాలు, ఇళ్ల మద్య వైన్ షాపులు, హాస్టల్ వలన అంబులెన్స్ లు పోవడానికి దారి లేకుండా ఇబ్బందులతో వున్న ప్రజలకు మరొక ఇబ్బంది సృష్టిస్తున్నారని అన్నారు. ఒక గవర్నమెంట్ స్కూల్ లేక, 100 పడకల హాస్పిటల్ లేక, లైబ్రరీ లేక, అట స్థలము లేక ఇబంది పడుతున్న ప్రజలకు ముగ్గర కార్పొరేటర్లతో మరోసమస్య గా మారుతుంది అని తెలిపారు. మోరీలు ఒక డివిజన్ లో పొంగితే మురికి నీరు వేరొక డివిజన్ లో పారడం ఇబ్బంది పడుతున్న ప్రజలు ఎవరి వద్దకు వెళ్ళాలి అని ఆయన ప్రశ్నించారు. కెపిహెచ్బి డివిజన్ ఈ డబ్ల్యూ ఎస్, ఎల్ఐసి, ఎం ఐ జి, హెచ్ ఐ జి లలో నివసించే ప్రజలను విడతీయకుండ అన్ని ఒకరి సారధ్యం ఉండేలా పునరాలోచన చేయాలని జిహెచ్ఎంసి అధికారులను జనసేన తరపున కోరుకుంటున్నామని అన్నారు.



# ఎల్బీనగర్ నియోజకవర్గమంటే సీఎం రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక అభిమానం

**- కాంగ్రెస్ హాయంలో అధిక నిధులతో నియోజకవర్గ అభివృద్ధి**

**- వనస్థలిపురం డివిజన్ లో పర్యటించిన మధుయాష్కి**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా మార్చాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ నగర అభివృద్ధికి కృషి చేస్తున్నారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. ఈరోజు ఉదయం వనస్థలిపురం డివిజన్లో పర్యటించిన మధుయాష్కి కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి తో కలిసి ప్రశాంత్ నగర్ లో రూ. 23 లక్షలతో చేపట్టనున్న యోగా షెడ్డు నిర్మాణనికి భూమి పూజ చేశారు. అదేవిధంగా సదరు కాలనీలోని కనకదుర్గ దేవాలయం వద్ద ఇటీవల నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి గారికి ఎల్బీనగర్ మీద ప్రత్యేక అభిమానం ఉందని, అతను ఎంపీగా పోటీ చేసిన సమయంలో అత్యధిక మెజారిటీని ఎల్బీనగర్ నియోజకవర్గం అందించింది అన్నారు. గత పదేళ్లలో కంటే ఎక్కువ నిధులు ఎల్బీనగర్ కు విడుదల చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తాను సీఎం రేవంత్ రెడ్డి ని కలిసినప్పుడు కూడా నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించాలని అడిగానని, అందుకే కాలనీలలో మౌలిక వసతులకు నిధులు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి పేరిట పార్టీలు మారి, పదవులు పొంది, భూములు కబ్జా పెట్టి, వేలకోట్లు సంపాదించిన వారికి ఎన్నికల సమయంలో బుద్ధి చెప్పాలన్నారు. గెలుపోవటంతో సంబంధం లేకుండా నియోజకవర్గ అభివృద్ధికి తాను కృషి చేస్తున్నట్లు వివరించారు. మరి నీ నిద్ర కోసం త్వరలోనే జిహెచ్ఎంసి కమిషన్ కలిసి మంజూరు చేయించనున్నట్లు వివరించారు. కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో డివిజన్ కు నిధులు ఇవ్వకుండా కేవలం కార్పొరేటర్లకు లాప్టాప్ లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో జిహెచ్ఎంసికి అధిక నిధులు వస్తున్నాయని పేర్కొన్నారు. మధుయాష్కి సహకారంతో ఎల్బీనగర్ నియోజకవర్గంలో అన్ని డివిజన్ల అభివృద్ధికి నిధులు మంజూరు అవుతూ అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రశాంత్ నగర్ లో కాలనీవాసులు చెప్పిన ఆయా సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపట్టి రామారావు మాట్లాడుతూ అడగగానే యోగ షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మధుయాష్కి గారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పృథ్వి చౌదరి , పీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ యాదవ్ , ఆయా డివిజన్ల అధ్యక్షులు మకుటం సదాశివుడు వేణుగోపాల్ యాదవ్ , శ్రీపాల్ రెడ్డి చిన్నగోని రవీందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ బుడ్డ సత్యనారాయణ గణేష్నాయక్ నాయక్ కర్మన్ఘాట్ దేవాలయ కమిటీ డైరెక్టర్లు కంచర్ల కవిత, నరేష్ దిండు ప్రవీణ్, నాయకులు సామ మహేశ్వర్ రెడ్డి పార్వతి గణేష్ రెడ్డి, భీమిడి రామకృష్ణారెడ్డి ప్రశాంత్ నగర్ కాలనీ అధ్యక్షులు బాలాజీ గారు, ప్రధాన కార్యదర్శి కరుణాకర్ రెడ్డి , కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# నందమూరి నగర్‌లో రేషన్ షాపు, అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు కోరుతూ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కి వినతిపత్రం అందజేసిన బస్తి వాసులు



**బోయిన్ పల్లి,డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ వార్డు–6 నందమూరి నగర్ నివాసితులు శుక్రవారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ని కలిసి రేషన్ షాపు, అంగన్‌వాడీ కేంద్రాలను తమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఎన్నో ఏళ్లుగా నందమూరి నగర్‌లో రేషన్ డిపో లేకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకోవాల్సి వస్తోందని, ఇది వృద్ధులకు, మహిళలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నదని వాసులు యువత తెలిపారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రం లేనందున చిన్నారులకు అందాల్సిన పోషకాహారం, ప్రీ–స్కూల్ సదుపాయాలు అందక రోజు రోజుకు సమస్యలు ఎక్కువవుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. బస్తి వాసుల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి, నందమూరి నగర్‌లో రేషన్ షాపు, అంగన్‌వాడీ కేంద్రాన్ని త్వరితగతిన ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కూకట్ పల్లి నూతన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా జి. తిమ్మప్ప బాధ్యతలు

**కూకట్ పల్లి, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నూతన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా జి. తిమ్మప్ప బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ముత్తు యాదవ్ రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ కు బదిలయ్యారు. ఆయన స్థానంలో ఆల్వాల్ పోలీస్ స్టేషన్లో డిఐగా విధులు నిర్వహిస్తున్న తిమ్మప్ప కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ తిమ్మప్ప మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తా అని తెలిపారు.



# కొండ వెంకట రంగారెడ్డి సేవలు చిరస్మరణీయం

**- చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**
**- కొండా వెంకట రంగారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు**



**చేవెళ్ల డిసెంబర్ 12(ప్రజా జ్యోతి):** తెలంగాణ ఉద్యమంలో దివంగత ఉప ముఖ్యమంత్రి కొండా వెంకట రంగారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొండా వెంకట రంగారెడ్డి 135వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని రంగారెడ్డి విగ్రహానికి బిజెపి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. తెలంగాణ కోసం ఆయన చేసిన పోరాటం విద్యారంగానికి చేసిన అమూల్యమైన కృషి ఎనలేనిది అన్నారు. కొండా వెంకట రంగారెడ్డి నిబద్ధత ధైర్యం ప్రజల పట్ల ప్రేమ ఇవన్నీ నేటితరం నాయకులకు ఆదర్శమని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. యువత విద్యార్థులు ఆయన స్ఫూర్తిగా అనుసరించి సమాజం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండ రాందేవ్ రెడ్డి, డాక్టర్ మీరా, బిజెపి నాయకులు ఆంజనేయులు గౌడ్, శర్వలింగం, మాణిక్య రెడ్డి, దయాకర్ రెడ్డి, విట్టల్ రెడ్డి, అశోక్, శ్రీకాంత్ రెడ్డి, చీర శ్రీనివాస్, పాగా వెంకటేష్, సత్యనారాయణ కృష్ణమోహన్, కృష్ణారెడ్డి, రవి, చందు శ్రీనివాస్ రెడ్డి, రవి, గని మహేశ్వర్ రెడ్డి శ్రీనివాస్, బాలరాజు, జయసింహారెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాట్ గుర్తుకు ఓటేసి..గౌడిచెర్ల శ్రీనివాస్ ను గెలిపిద్దాం

**- ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి**
**- అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా**
**- ముడిమ్యాల సర్పంచ్ అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్**





**చేవెళ్ల డిసెంబర్ 12(ప్రజా జ్యోతి):** ముడిమ్యాల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గ్రామాభివృద్ధి ఆకాక్షించే యువకుడు గౌడిచెర్ల శ్రీనివాస్ ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం చివరి రోజు గ్రామంలో ప్రచారం జోరందుకుంది. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి బ్యాట్ గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. యువకునిగా శ్రీనివాస్ కు అవకాశం కల్పించాలని గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని అన్నారు. గ్రామాభివృద్ధి కొరకే సర్పంచ్ గా పోటీ చేస్తున్నారని ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. గ్రామాభివృద్ధి ద్యేయంగా శ్రీనివాస్ పని చేస్తారన్నారు. ఇప్పటికీ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని సర్పంచ్ గా శ్రీనివాస్ ను గెలిపిస్తే మరికొన్ని ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా కృషి చేస్తానన్నారు. అలాగే గ్రామ అభివృద్ధి కొరకు అత్యధిక నిధుల మంజూరుకు కృషి చేసేలా చొరవ తీసుకుంటానన్నారు. అలాగే గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. గ్రామాభివృద్ధిని కోరుకునే యువకుడు శ్రీనివాస్ బ్యాట్ గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ చేసే అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. గ్రామాభివృద్ధి ద్యేయంగా పని చేస్తానన్నారు. అందరి సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. గ్రామ ప్రజలారా ఒక అవకాశం ఇచ్చి సర్పంచ్ గా దీవించాలని సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో ఆడపిల్ల పుడితే 21 వేలు,ప్రతి ఆడపిల్ల పెళ్లికి పుస్తెమెట్టెలు,25 వేల నగదు సహాయం అందిస్తానని, గ్రామంలో ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి తన వంతు కృషి అందిస్తానని గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, ఓబిసి మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మహిళా మండల కార్యదర్శి గోనే సరిత ప్రతాపరెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## కేసి తండా గ్రామాన్ని అన్ని రంగాలలో

# అభివృద్ధి చేయడమే లక్ష్యం

**కేసి తండా గ్రామంలో ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి జాటోత్ స్వరూప రవిందర్ నాయక్**

**మహేశ్వరం, డిసెంబర్ 12,(ప్రజా జ్యోతి)**కేసి తండా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం అని కేసి తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థి జాటోత్ స్వరూప రవిందర్ నాయక్ అన్నారు.మహేశ్వరం మండల కేంద్రం కోత్వాల్ చెర్వు తాండ గ్రామ పంచాయతి అభ్యర్థిగా జాటోత్ స్వరూప రవిందర్ నాయక్ పోటీ చేస్తున్నారు. అన్ని పార్టీలకన్నా అందరి అభ్యర్థుల కన్నా ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. పార్టీ అధికారంలో ఉన్నందున గెలిచిన వెంటనే అభివృద్ధి కోసం అధిక నిధులు తీసుకొచ్చే అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని అన్నారు. కేసి తండా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని జాటోత్ స్వరూప రవిందర్ నాయక్ అన్నారు. గ్రామ సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా చేస్తానని ప్రజలకు సేవ చేయడానికి ప్రజల ముందుకు వస్తున్నానని ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యల కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. ప్రజలు నా గుర్తు కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# ఈశ్వర చారి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారం

**- కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కులు అందజేసిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్**



**కూకట్ పల్లి, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించలేదంటూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ లో నివాసం ఉండే ఈశ్వర చారి మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలుపుతూ శుక్రవారం టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈశ్వర చారి నివాసానికి వెళ్లి రూ. ఐదు లక్షల చెక్కులు కుటుంబ సభ్యులకు అందజేశారు. మీకు ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు వారు హామీ ఇచ్చారు.

# ఎస్ బి ఐ మూడు రోజుల మెగా ప్రాపర్టీ షో




**శేరిలింగంపల్లి,డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):** దేశంలోని అతిపెద్ద ఆర్థిక సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి మెగా ప్రాపర్టీ షోను నిర్వహిస్తోంది.నివాస కొనుగోలుదారులకు ఆస్తులను అందుబాటులో ఉంచే లక్ష్యంతో, డిసెంబర్ 19 నుండి 21 వరకు హైటెక్స్‌లోని హాల్ నంబర్ 4లో దీనిని నిర్వహిస్తున్నారు.గురువారం నాడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ ప్రధాన కార్యాలయంలో,బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్.రాధాకృష్ణన్,ఇతర అధికారులతో కలిసి ప్రచార ప్రచారాన్ని ప్రారంభించారు.తరువాత,మీడియా సమావేశంలో మాట్లాడుతూ... గృహ రుణాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్కెట్ లీడర్ అని, ఈ ఎక్స్‌పోలో 60 మందికి పైగా డెవలపర్లు తమ వివిధ ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఆసక్తిగల కస్టమర్లు ఎక్స్‌పోలో నివాసాలను కొనుగోలు చేయడం ద్వారా వివిధ తగ్గింపులను పొందవచ్చునని తెలిపారు.ప్రాసెసింగ్ ఫీజులు, లీగల్,వాల్యుయేషన్ ఛార్జీలు కూడా మాఫీ చేయబడుతున్నాయి.గృహ రుణ వడ్డీ రేట్లు 7.7% నుండి 8.5% వరకు ఉంటాయి. రుణగ్రహీత యొక్క క్రెడిట్,ఆస్తి ఆధారంగా వడ్డీ రేట్లు అమలు చేయబడతాయని పేర్కొన్నారు.

# సఖిబజార్ ఎగ్జిబిషన్ మొదటి రోజు విశేష స్పందన



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్లో ఈనెల 12, 13వ తేదీలలో జరుగుతున్న సఖి బజార్ రెండవ వార్షికోత్సవం, క్రిస్మస్, సంక్రాంతి ఎడిషన్ ఎగ్జిబిషన్ మొదటి రోజు విశేష స్పందన లభించింది. ఈ ఎగ్జిబిషన్ ను శుక్రవారం నాడు మొదటి రోజు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిని నటి రేణు దేశాయ్ ప్రారంభించారు. ఈ చుట్టుపక్కల ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆమె కోరారు. అనంతరం సఖి బజార్ నిర్వాహకులు తరుణి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ లో అన్ని రకాల డ్రెస్సెస్, జ్యువలరీ, హెూమ్ డెక్కర్స్, ఫుట్వేర్, శారీలు, పిల్లలు ఆడుకోవడానికి కిడ్స్ జోన్, ఫుడ్ ఫెస్టివల్, లైవ్ బ్యాండ్ విత్ ఓపెన్ మైక్, మిగతా అన్ని రకాల వెరైటీలు ఉన్నాయని అన్నారు. ఇంకా ఒక్కరోజే ఉంది కాబట్టి ఈ పరిసర ప్రాంత ప్రజలు ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి

**-రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పుటం పురుషోత్తం పటేల్**

**- జిల్లా నూతన అధ్యక్షులుగా వేల్పుల శ్రీనివాస్ పటేల్ ఏకగ్రీవం**





**శామీర్ పేట్, డిసెంబర్ 12,(ప్రజాజ్యోతి)**తెలంగాణలో మున్నూరు కాపులు అన్ని రంగాల్లోనూ వెనుకబడిపోయారని, రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ అన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం అలియాబాద్ చౌరస్తా లోని శుభం గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం గౌరవ అధ్యక్షులు మామిండ్ల శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్,రాష్ట్ర అఫెక్స్ కమిటీ కన్వీనర్ మీసాల చంద్రయ్య పటేల్, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య పటేల్, బిజెపి జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ పటేల్హాజరయ్యారు. మల్కా కొమురయ్య మాట్లాడుతూ మున్నూరు కాపులందరూ ఏకాతాటి మీదకు వచ్చి అందరి ఆమోదం తో ఏకగ్రీవంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుణ్ణి ఎన్నుకోవడం మున్నూరు కాపుల ఐక్యతకు నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షునిగా వేల్పుల శ్రీనివాస్ పటేల్, ప్రధాన కార్యదర్శి గా చాట్లపల్లి నర్సింగ్ రావు, ఉపాధ్యక్షులుగా పాదం వెంకటేశ్వర్లు పటేల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో మేడ్చల్ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కుల పెద్దలకు, సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. మామిండ్ల శ్రీనివాస్ పటేల్ ను వేదిక సాక్షిగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, అదేవిదంగా రంగారెడ్డి జిల్లా ఎన్నికల ఇంచార్జిగా రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిటీ అధ్యక్షురాలు బండి పద్మ పటేల్, కాంగ్రెస్ రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు తూము వినయ్ పటేల్, బిజెపి రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు దివాకర్ పటేల్, పోతం వెంకటేశ్వర్లు పటేల్, ఇంద్రజాలకుడు సామల వేణు పటేల్, పర్వతం సతీష్ పటేల్, గౌనె శ్రీనివాస్ పటేల్, బుద్ది సత్తయ్య పటేల్, ముత్యాల రాజశేఖర్ పటేల్, ఆకుల సత్యనారాయణ పటేల్, బల్లెపుల చంద్రశేఖర్ పటేల్, ఆకుల సురేష్ పటేల్, ఇందూరి తిరుపతి పటేల్, కర్ర వెంకన్న పటేల్, యంజాల పద్మయ్య పటేల్, చాట్లపల్లి నర్సింగ్ రావు పటేల్, చిందం మహేందర్ పటేల్, తోట నరేష్ పటేల్, ఉమ్మడి శామీర్ పేట్ మండలం ప్రింట్ మీడియా అధ్యక్షుడు క్యాతం రవి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మజీద్ పూర్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న మేడిపల్లి ప్రియ

**-ప్రచారానికి విశేష స్పందన బ్రహ్మరథం పడుతున్న ఓటర్లు**

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని మజీద్ పూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మేడిపల్లి ప్రియ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా ఓటర్లు బ్రహ్మరథం పడుతున్నారు. మజీద్ పూర్ లో గ్రామపంచాయతీ పరిధిలో తమ ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం కొనసాగించారు. ఆమెకు మద్దతుగా గ్రామస్తులు స్వచ్ఛందంగా తరలివచ్చి ప్రచారంలో పాల్గొంటున్నారు. సర్పంచ్ అభ్యర్థి మేడిపల్లి ప్రియ మాట్లాడుతూ ఎన్నికల గుర్తు ఉంగరం పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచిగా తనను గెలిపిస్తే మాటల్లో చెప్పనని చేతల్లో చూపుతానన్నారు. ప్రతి గడపకు వెళ్లి ఆప్యాయతతో పలకరిస్తూ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. తాను నాయకురాలిగా కాకుండా ప్రజలకు ప్రజా సేవకురాలిగా సేవ చేసుకుంటానన్నారు. సర్పంచిగా తాను గెలిపిస్తే మజీద్ పూర్ ను ఆదర్శవంతమైన



గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాతామన్నారు. మజీద్ పూర్ గ్రామ అభివృద్ధికి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలన్నీ తనకు తెలుసునని,ప్రాధాన్యత క్రమంలో ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని ప్రజలకు వాగ్దానం చేశారు.



# సర్పంచ్ గా దీవించండి

**-ఆలూరును ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతా**

**-అంబేద్కర్ సాక్షిగా గ్రామానికి ఇచ్చిన హామీలను నెరవేరుస్తా**

**-ఆలూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి కసిరే విజయలక్ష్మి వెంకటేష్**





**చేవెళ్ల డిసెంబర్ 12(ప్రజా జ్యోతి):** ఆలూరు గ్రామ ప్రజల ఆశీర్వాదంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ఆలూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి కసిరే విజయలక్ష్మి వెంకటేష్ అన్నారు. గ్రామంలో శుక్రవారం చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. కుల మతాలకతీతంగా ప్రజల నుంచి అపూర్వ మద్దతు లభిస్తుంది. గ్రామంలో ప్రతి వీధిలో తిరిగి ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కసిరే విజయలక్ష్మి వెంకటేష్ మాట్లాడుతూ... గ్రామాభివృద్ధి కోసమే సర్పంచిగా పోటీ చేస్తున్నానని గ్రామ ప్రజల ఆశీర్వాదం ఉండాలన్నారు. అంబేద్కర్ సాక్షిగా గ్రామానికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానన్నారు. గ్రామంలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజ్ రైతుల పొలాల వద్దకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణం చేపడతానన్నారు. గ్రామ ప్రజలకు నాయకుడిగా కాకుండా సేవకుడిగా పని చేస్తానన్నారు. గ్రామ ప్రజలకు అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తానని గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ప్రజలంతా ఆశీర్వదించి దీవించాలని సర్పంచిగా ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ బృందావన్ కాలనీ పర్యటన

**భూలక్ష్మమ్మ అమ్మవారిని దర్శించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**

**కాలనీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు**



**బోయిన్ పల్లి, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ బృందావన్ కాలనీలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శుక్రవారం పర్యటించారు. ముందుగా భూలక్ష్మమ్మ అమ్మవారి దర్శనం చేసి, అనంతరం కాలనీ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి స్ట్రీట్ లైట్లు పనిచేయకపోవడం, షీల్డ్ లిఫ్టింగ్ సమస్యలు, చెట్లు పెరిగి రహదారులకు అంతరాయం కల్గించడం వంటి సమస్యలను తెలియజేశారు. వాసుల సమస్యలను శ్రద్ధగా విన్న కార్పొరేటర్ నరసింహ యాదవ్ వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నరసింహ, వీరేష్, రామ్మోహన్, హనుమంతరావు, మీనా, రమా, సత్యనారాయణ, ఆనంద్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**మోత్కుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి సంపూర్ణ రాములు**



**మొయినాబాద్ :డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)**అవకాశం ఇచ్చి ఆదరించండి అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని మోత్కుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి సంపూర్ణ రాములు,ఓటర్లను వేడుకున్నారు, శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 14న ఆదివారం జరిగే సర్పంచి ఎన్నికలలో ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు, మోత్కుపల్లి గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, అదేవిధంగా గ్రామ ప్రజలకు మంచినీటి సరఫరా గ్రామంలో చెత్తను తీయించి నిత్యం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతానని తెలిపారు, గ్రామంలోని పెండింగ్ లో డ్రైనేజీ, సిసి రోడ్లను, నాణ్యమైన విద్య, వైద్యం, ప్రతి ఆరు నెలలకు ఒకసారి గ్రామంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు, మోత్కుపల్లి గ్రామస్తులు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు,

# బోయిన్ పల్లి జివిఆర్ గార్డెన్‌లో మహా పడిపూజ వైభవం

## అయ్యప్ప స్వామి మహా పడిపూజకు ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ సీనియర్ నేత జంపన్న ప్రతాప్



**బోయిన్ పల్లి, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** బోయిన్ పల్లి జివిఆర్ గార్డెన్ వద్ద సంతోష్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా పడిపూజ సందర్భంగా పరిసర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములు సాంప్రదాయ దుస్తులతో దర్శనం చేసుకొని స్వామివారికి పూజలు చేయగా, భక్తిపరివాహకంగా ప్రాంతమంతా మార్మోగింది. శశి గురుస్వామి భజన బృందం ఆలపించిన అయ్యప్ప భక్తి గీతాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పూజావిధులు పూర్తయ్యిన అనంతరం భక్తులందరికీ అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాజు యాదవ్, శరత్, సాయి చరణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బాకారం జాగీర్ 1 వ వార్డు సభ్యులు గెలిపించండి అభివృద్ధి చేస్తా

## - వార్డు సభ్యుల అభ్యర్థి కొంతం నాగేశ్వర్ రెడ్డి



**మొయినాబాద్ :డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)** అవకాశం ఇచ్చి ఆదరించండి అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తానని బాకారం 1వ వార్డు సభ్యులు అభ్యర్థి కొంతం నాగేశ్వర్ రెడ్డి వార్డు ఓటర్లను వేడుకున్నారు, శుక్రవారం ఎన్నికల ప్రచారం భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వపిాంచి గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరాం ు, ఈ సందర్భంగా కొంతం నాగే శ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ఈ నెల 14 న ఆదివారం జరిగే ఎన్నికలలో గ్యాస్ పొయ్యి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు, బాకారం 1 వ వార్డు అభివృద్ధికి, నిరంతనం కృషి చేస్తానని ఓటర్లకు తెలియజేశారు,

# మోత్కుపల్లి 3 వ వార్డు సభ్యులు గెలిపించండి అభివృద్ధి చేస్తా

## - వార్డు సభ్యుల అభ్యర్థి మోత్కుపల్లి సునీల్



**మొయినాబాద్ :డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)** అవకాశం ఇచ్చి ఆదరించండి అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తానని మోత్కుపల్లి 3 వ వార్డు సభ్యులు అభ్యర్థి సునీల్ వార్డు ఓటర్లను వేడుకున్నారు, శుక్రవారం ఎన్నికల ప్రచారం భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించి గౌను గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు, ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ... ఈ నెల 14 న ఆదివారం జరిగే ఎన్నికలలో గౌను గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు, మోత్కుపల్లి 3 వ వార్డు అభివృద్ధికి, నిరంతనం కృషి చేస్తానని ఓటర్లకు తెలియజేశారు,

# కేం.జి.రెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీలో ఫస్ట్ ఇయర్ బీటెక్ విద్యార్థుల సమావేశం



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):** కేం.జీ. రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఫస్ట్ ఇయర్ బి-టెక్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ సెషన్‌ను తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ డా. బాలకిష్ట రెడ్డి సందర్శించి, విలువైన ప్రసంగం అందించారు. ఈ సందర్భంగా డా. రెడ్డి,భారత దేశ భవిష్యత్తును మలిచే సాంకేతిక విజ్ఞానానికి వేగంగా పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించి,విద్యార్థులు ఆవిష్కరణ, నిరంతర నైపుణ్యాభివృద్ధి, నైతిక విలువలతో కూడిన సాంకేతిక వినియోగం,ప్రత్యేకంగా కృత్రిమ మేధస్సు పై దృష్టి పెట్టాలని ప్రోత్సహించారు. అలాగే భారత రాజ్యాంగంలోని ప్రాస్తావికం లోని సార్వభౌమత్వం,సామ్యవాదం,లౌకికత్వం, ప్రజాస్వామ్యం,గణతంత్రం,న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ,సౌభ్రాతృత్వం వంటి మూలభూత విలువల ప్రాధాన్యతను వివరించి, విద్యార్థులు విద్యా ప్రయాణంలోనూ,వృత్తి జీవితంలోనూ ఈ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టాలని ప్రేరేపించారు. కార్యక్రమం చివరగా కేం.జీ. రెడ్డి కాలేజ్ డైరీను ప్రొఫెసర్ డా. బాలకిష్టరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేం.జీ. రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఛైర్మన్ ఎల్ ఎన్. కె.ఆకృష్ణ రెడ్డి,డీన్ అకడెమిక్స్ డా. ఎం.ఎన్. నరసయ్య,అరిస్టాటిల్ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని మరింత విశిష్టంగా నిలిపారు. ఈ ఆవిష్కరణతో కేం.జీ.రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి ప్రస్థానంలో మరో ముఖ్యమైన మైలురాయి చేరుకుంది.

# పాలమాకుల సర్పంచ్ గా కోటేశ్వర్ గౌడ్ గెలుపు

## -ఆదర్శగ్రామంగా అభివృద్ధి చేస్తా- పాలమాకుల నూతన సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్



**రాజేంద్రనగర్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)** పాలమాకుల గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తానని పాలమాకుల నూతనంగా గెలుపొందిన సర్పంచ్ ఉట్కూరి కోటేశ్వర్ గౌడ్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఉట్కూరి కోటేశ్వర్ గౌడ్ ఎన్నికలలో నిలబడి తన సమీప అభ్యర్థి రవి నాయక్ పై 1167 ఓట్ల మెజార్టీతో కోటీశ్వర్ గౌడ్ గెలుపొందారు. నూతనంగా సర్పంచ్గా గెలుపొందిన కోటేశ్వర్ గౌడ్ ను కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ ముదిరాజ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలలో గ్రామ ప్రజలు గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పంతో తనకు భారీ మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించారన్నారు. తనపై గ్రామ ప్రజలు మరింత భారాన్ని పెట్టారని, ఈ విజయం తన విజయం కాదని గ్రామ ప్రజల విజయమన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన కొరకు నిరంతరం కృషి చేస్తానన్నారు. గతంలో గెలిచిన సర్పంచ్లు గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేసి పట్టించుకోలేదన్నారు. కనీసం గ్రామంలో గ్రామ పంచాయతీ భవనాన్ని కూడా నిర్మించలేదన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి పైప్లైన్లు నిర్మించాల్సి ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా గెలుపొందిన పాలమాకుల గ్రామ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్ పల్లి సర్పంచిగా ఎల్గని ప్రభాకర్ గౌడ్ గెలుపు



## -గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి -సుల్తాన్ పల్లి నూతన సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్

**రాజేంద్రనగర్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)** సుల్తాన్ పల్లి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని సుల్తాన్ పల్లి నూతన సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామం పంచాయతీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎలుగని ప్రభాకర్ గౌడ్ తన సమీప అభ్యర్థి వీరచారిపై 200 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుల్తాన్ పల్లి గ్రామ ప్రజలు తనపై నమ్మకం ఉంచి గ్రామ అభివృద్ధి కొరకు భారీ మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు. తనకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని, ఈ విజయం గ్రామ ప్రజలకు అంకితం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో గ్రామ అభివృద్ధి కృషి చేస్తానని, గ్రామంలో మిగిలి ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో నూతన పైప్ లైన్లు వేసి అభివృద్ధి చేస్తానన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా పనిచేస్తానని అన్నారు.

# పెద్ద షాపూర్ సర్పంచ్ గా సునీత సత్యనారాయణ గౌడ్ గెలుపు



**రాజేంద్రనగర్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)** గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ ఎన్నికల బరిలో నిలవడంతో గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికలలో తన సమీప అభ్యర్థి చెక్కల స్పందన చంద్రశేఖర్ పై 56 ఓట్ల మెజార్టీతో దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ గెలుపొందారు. పెద్ద షాపూర్ సర్పంచ్ గా గెలుపొందిన దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ కు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్ద షాపూర్ గ్రామ అభివృద్ధి కొరకు కష్టపడి పని చేస్తానని పెద్ద షాపూర్ గ్రామ ప్రజలు తనపై నమ్మకం ఉంచి సర్పంచ్ ఎన్నికలలో ఓట్లు వేసి గెలిపించడం జరిగిందన్నారు. ఈ గెలుపు తనది కాదని గ్రామ ప్రజల అన్నారు ఈ గెలుపుతో తనపై మరింత భారం పెగిలింది అన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుంచి ఏ సంక్షేమ పథకం వచ్చినా గ్రామంలోని అర్హులందరికీ అందే విధంగా కృషి చేస్తానన్నారు. ప్రజలందరి సహాయ సహకారాలు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా గెలుపొందిన వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద తుప్పర గ్రామ సర్పంచ్ గా సుమలత రాజు యాదవ్ గెలుపు



**రాజేంద్రనగర్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)** గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద తుప్పర గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అంకం సుమలత రాజు యాదవ్ గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికలలో తమ సమీప అభ్యర్థి బొద్దం యాదమ్మ అంజయ్యపై 120 ఓట్ల మెజార్టీతో అంకం సుమలత రాజు యాదవ్ గెలుపొందారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్ద తుప్పర గ్రామపంచాయతీ సర్పంచిగా మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, గ్రామంలోని ప్రతి ఒక్కరి మద్దతుతో గెలుపొందడం జరిగిందన్నారు. తనకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. గ్రామ అభివృద్ధి కొరకు తమపై ప్రజలు నమ్మి ఓటు వేసి గెలిపించాలని ప్రజల నమ్మకాన్ని గ్రామాన్ని అభివృద్ధి చేసి నిలబెట్టుకుంటామన్నారు. గతంలో సర్పంచ్ గా పనిచేసిన వారు గ్రామంలో ఎక్కడ అభివృద్ధి చేయకుండా కాలయాపన చేశారని అన్నారు. గ్రామంలో మిగిలి ఉన్న సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా పనిచేస్తామన్నారు. ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తానన్నారు.

# మదనపల్లి కొత్త తాండ సర్పంచ్ గా పాత్లావత్ బుజ్జి గోపాల్ నాయక్ గెలుపు

**-ఒక్క ఓటు మెజార్టీతో గెలుపొందిన సర్పంచ్ బుజ్జి గోపాల్ నాయక్**

**రాజేంద్రనగర్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)** పంచాయతీ ఎన్నికలలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదనపల్లి కొత్త తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థి పాత్లావత్ బుజ్జి గోపాల్ నాయక్ గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికలలో తమ సమీప అభ్యర్థి కొర్ర లీలా దేవా నాయక్ పై ఒక్క ఓటు మెజార్టీతో పాతల్లావత్ బుజ్జి గోపాల్ నాయక్ గెలుపొందారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనను సర్పంచ్ గా ఎన్నికల్లో గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలు గ్రామంలోని ప్రతి ఆడబిడ్డ పెళ్లికి 50,116 రూపాయలు ఇస్తానని, గ్రామంలో సొంత నిధులతో వాటర్ ఫిల్టర్ నిర్మించి ఇంటింటికి మంచి నీటిని అందిస్తానన్నారు. పెన్షన్ లేని ప్రతి ఒక్క వృద్ధులకు, ఒంటరి మహిళలకు పెన్షన్ వచ్చేలా చేస్తానన్నారు. మహిళా సంఘానికి రెండు వందల గజాల స్థలం ఇచ్చి ప్రభుత్వ నిధులతో భవన నిర్మాణం చేయిస్తానన్నారు. ఇండ్లు లేని ప్రతి నిరుపేదకు అరవై గజాల స్థలం ఇచ్చి, ఇందిరమ్మ పథకంలో ఇంటి నిర్మాణం చేస్తూ, గ్రామపంచాయతీ భవనానికి కూడా స్థలం కేటాయించి ప్రభుత్వం నిధులతో నిర్మిస్తానన్నారు. గ్రామంకు ముఖద్వారం నిర్మించి, యువకులకు క్రీడా స్థలం



నిర్మిస్తానన్నారు. గ్రామంలో ఇండ్ల పైన ఉన్న విద్యుత్ తీగలను తొలగించి, వీధి దీపాలు ఏర్పాటు చేసి, గ్రామంలో మిగిలి ఉన్న సిసి రోడ్లు అందరూ డ్రైనేజీని అభివృద్ధి చేస్తానని ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానన్నారు.

# పెద్ద షాపూర్ తాండ సర్పంచ్ గా రవి నాయక్ గెలుపు

**రాజేంద్రనగర్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)** గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ తాండ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సభావట్ రవి నాయక్ గురువారం జరిగిన సర్పంచ్ ఎన్నికలలో తన సమీప అభ్యర్థి రాము నాయక్ పై 278 ఓట్ల మెజార్టీతో రవి నాయక్ గెలుపొందారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదేళ్ల క్రితం పెద్ద షాపూర్ తాండ గ్రామపంచాయతీగా ఏర్పడిందని గతంలో గెలిచినవారు. గ్రామంలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా గ్రామాన్ని గాలికి వదిలేసారన్నారు. దానివల్ల గ్రామం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. గ్రామంలోని ఉన్న ప్రతి ఒక్కరు తనపై నమ్మకం ఉంచి సర్పంచిగా గెలిపించాలని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిలబెట్టుకుంటానన్నారు. పంచాయతీ ఎన్నికలు ఇచ్చిన హామీలన్నీ గ్రామ పంచాయితీ ఆఫీస్, మహిళలకు డ్వాక్రా భవనము, యువతకు క్రీడా ప్రాంగణము నిర్మిస్తానని అంతేకాకుండా లైబ్రరీ, బడుగు బలహీన వర్గాల వారికి అవకాశమున్న వారికి ప్రభుత్వ పథకాలను అందించే ప్రయత్నము చేస్తానని అన్నారు. ప్రభుత్వం నుంచి ఏ పథకం వచ్చినా అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తానన్నారు గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు వీధి దీపాలు అభివృద్ధి చేస్తానని ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేసి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు.



# క్రికెట్ మ్యాచ్ సెలెక్ట్ అయిన వారికి అభినందనలు తెలియజేసిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోఎస్ కాలనీకి చెందిన నల్ల క్రాంతి రెడ్డి టాటా డబ్ల్యూపిఎల్ క్రికెట్ మ్యాచ్ కు సెలెక్ట్ అయిన సందర్భంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి వారి కార్యాలయంలో కలవడం జరిగిందిఈ సందర్భంగా కార్పొరేటర్ క్రాంతి రెడ్డి ని శాలువాతో సత్కరించి రాబోయే రోజుల్లో మన బి.ఎన్.రెడ్డి డివిజన్ కు మరియు రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని అనంతరం వారికి క్రికెట్ బ్యాట్ ను బహుమతిగా ఇవ్వడం జరిగింది మరియు మన డివిజన్ నుంచి ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ కు సెలెక్ట్ అయ్యేవిధంగా కోచింగ్ ఇచ్చినందుకు క్రికెట్ కోచ్ శివాజీ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రికెట్ కోచ్ శివాజీ, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు చిన్న యాదవ్ మరియు తదితరులు ఉన్నారు.

# 28న బీసీ జన భోజనాల మహోత్సవాన్ని విజయవంతం చేయండి: బీసీ నేతలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఈ నెల 28 వ తేదీన హైదరాబాద్, ఆటోనగర్ లోని అనన్య రిసార్ట్స్ లో నిర్వహిస్తున్న బీసీ జన భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలువురు బీసీ నేతలు కోరారు. బీసీ జనభోజన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రం, పోస్టర్ ను శుక్రవారం చింతలకుంట లోని ప్రలవి గార్డెన్స్ పలువురు బీసీ నేతలు ఆవిష్కరించారు. తెలంగాణలోని 130 బీసీ కులాల సాంస్కృతిక ఐక్యత ఆర్థిక స్వావలంబన రాజకీయ సాధికారతకై పునాదిగా అనేక ఉద్యమాలకు ఊపిరిపోసిన ఎల్.బి.నగర్ గడ్డ మీద, సబ్బండ బీసీ కులాల ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు, గాను ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. బీసీ లము "కలసి తిందాం – రాజ్యాధికారాన్ని సాధించుకుందాం అన్న నినాదంతో బీసీ జన భోజనాల మహోత్సవం కార్యక్రమాన్ని అందరి సహకారంతో నిర్వహించ తలపెట్టామని వారు చెప్పారు. ప్రతి బీసీ బిడ్డ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని బీసీ నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరమ్మ యాదవ్ కుంట్లూరు వెంకటేష్ గౌడ్, బొమ్మ రఘురామ్ నేత, కూరెళ్ళ వేములయ్య గౌడ్, సర్దార్ పుటం పురుషోత్తం, గండి జ్యోతి ప్రసాద్ యాదవ్, రాయగిరి ఉదయ్ గౌడ్, పెద్ది జగదీష్ నేత, ఎర్రమాద వెంకన్న, ప్రవీణ్ గౌడ్, కౌలే జగన్నాథం, ఖచామకూర రాజు, కేవీ గౌడ్, విశ్వనాథుల పుష్పగిరి, వేముల కొండల్ గౌడ్, సింగారం శ్రీనివాస్, గౌరి విశ్వకర్మ, ఉమా యాదవ్, ఉపేంద్రయాదవ్, బోయపల్లి లింగస్వామి, వీరమల్ల లింగయ్య, బోయపల్లి శ్రీరాములు, పొట్టబత్తిని జ్ఞానేశ్వర్, సాళ్వాచారి, జంపాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎచ్ఏఎల్ కాలనీలో శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 12(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఎచ్ఏఎల్ కాలనీలో పంబూ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.. ఈ కార్యక్రమంలో స్వాములు, కాలనీ వాసులు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# సెపక్ తక్రాలో మెరిసిన సైబరాబాద్ కానిస్టేబుల్

### 3 ఛాంపియన్‌షిప్‌లలో 5 పతకాలతో సత్తా చాటిన మనోజ్




**శేరిలింగంపల్లి,డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ సీఎస్‌డబ్ల్యూ విభాగానికి చెందిన కానిస్టేబుల్ ఎన్. మనోజ్‌కుమార్ అఖిల భారత పోలీస్ సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్ పోటీలలో వరుసగా మూడు సంవత్సరాలు ప్రతిభ చాటుతూ మొత్తం ఐదు కాంస్య పతకాలు సాధించారు. దక్షిణ ఆసియాకు చెందిన వేగవంతమైన ఈ క్రీడలో ఆటగాళ్లు కాళ్లు, మోకాళ్లు, ఛాతి,భుజాలు ఉపయోగించి గాలిలోనే బంతిని నెట్ పైకి వేయాలి. చురుకుదనం, సమతుల్యత, ప్రతిచర్యలు,సమన్వయం అవసరమైన ఈ క్రీడ అత్యంత సవాలుతో కూడుకున్నదిగా ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచింది. జలంధర్‌లో జరిగిన 71వ (2022), నాగ్‌పూర్‌లో నిర్వహించిన 72వ (2024), హర్యానా మధుబన్‌లో జరిగిన 73వ (2025) ఆల్ ఇండియా పోలీస్ సెపక్ తక్రా ఛాంపియ న్‌షిప్‌ల్లో పురుషుల టీమ్, పురుషుల క్వాడ్ విభాగాల్లో పతకాలు సాధిస్తూ మనోజ్ నిలకడైన ప్రదర్శన కనబర్చారు. మనోజ్ విజయాలకు సైబరాబాద్ పోలీసులు అభినందనలు తెలిపారు.

# ఉంగరం గుర్తుకు ఓటేసి.. ఆశీర్వదించండి

### - గుండాల గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా

### - గుండాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి తిప్పని కాంతరెడ్డి



చేవెళ్ల డిసెంబర్ 12(ప్రజా జ్యోతి): గుండాల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని గుండాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి తిప్పని కాంతరెడ్డి అన్నారు. గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. గ్రామంలో మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి కృషి చేసి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ప్రజాసేవే ధ్యేయంగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా సర్పంచిగా పోటీ చేస్తున్నానని అన్నారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని సర్పంచ్ గా ఆశీర్వదించాలన్నారు. గ్రామంలోని మహిళల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో మౌలిక వసతులు రోడ్లు, అండర్ డ్రైనేజ్, వీధి దీపాలు, కులాల వద్దకు ఫార్మేషన్ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానన్నారు. మీలో ఒకడిగా మీకు సేవ చేసి అవకాశం కల్పించాలని ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను గుండాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి తిప్పని కాంతరెడ్డి ప్రజలను కోరారు.

# మియాపూర్ అల్విన్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ జామ్‌కు చెక్

### - పిఎసి చైర్మన్ గాంధీ,ట్రాఫిక్ సిఐ ప్రశాంత్



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య కు శాశ్వత పరిష్కారం. సమస్యను పరిష్కరించిన మియాపూర్ ట్రాఫిక్ సిఐ ప్రశాంత్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ని ప్రత్యేకంగా అభినదించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. మియాపూర్ ఆల్విన్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి తీసుకోవాల్సిన చర్యల పై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ట్రాఫిక్ సిఐ ప్రశాంత్ జిహెచ్ఎంసి అధికారుల తో కలిసి పరిశీలించిన జిహెచ్ఎంసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ట్రాఫిక్ రహిత సమాజం కోసం కృషి చేస్తున్నాం అని,త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మియాపూర్ చౌరస్తా నుండి ఆల్విన్ చౌరస్తా మీదుగా నూతనంగా నిర్మించబోయే ఫ్లై ఓవర్ నిర్మాణము కు శంకుస్థాపన చేసుకోవడం జరుగుతుంది అని,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తమని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. మియాపూర్ అల్విన్ ఎక్స్ రోడ్ సమీపంలో భారీగా ట్రాఫిక్ ఏర్పడడంతో కొండాపూర్ వైపు నుండి వచ్చే ట్రాఫిక్‌ను తాత్కాలికంగా మదీనగూడ యూ–టర్న్ వద్ద (అల్విన్ సమీపంలో) ట్రాఫిక్ పోలీసులు దారి మళ్లించడం జరిగినది అని. సుమారు 300 మీటర్ల దూరం వరకు ట్రాఫిక్‌ను మార్చి,మియాపూర్ వైపు ఉండే రైట్ టర్న్‌ను మూసివేశారు. దీంతో ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు ఫ్రీ లెఫ్ట్ టర్న్‌ను అందుబాటులో ఉంచారు. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఈ చర్యలు తీసుకున్నామని,ప్రస్తుతం ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందుకలు లేకుండా సాఫీగా సాగుతుందని,ఫ్రీ లెఫ్ట్ తీసుకోవడం వలన ప్రజలకు,వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగినది అని,ట్రాఫిక్ రహిత సమాజం కోసం,సుఖవంతమైన ప్రయాణము కోసం బాటలు వేస్తున్నాం అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి ఈ శ్రీదేవి,ఏ ఈ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మౌనిక ఆంజనేయులు గెలుపు



**రాజేంద్రనగర్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)** గ్రామ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదన్ పల్లి గ్రామంలో సర్పంచ్ గా కృష్ణమోని మౌనిక ఆంజనేయులు గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికలలో తన సమీప అభ్యర్థి లత ఆంజనేయులుపై 36 ఓట్ల మెజార్టీతో మౌనిక ఆంజనేయులు గెలుపొందారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అన్ని అభివృద్ధి చేయడానికి తను అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని పెద్దలు మహిళలు యువకులు అంతా మద్దతుతో తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో మొదట సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వీధి దీపాలు, ఇండ్లపై ఉన్న విద్యుత్ తీగలను తొలగించే కార్యక్రమాన్ని మొదలుపెడతామన్నారు. ప్రభుత్వం నుంచి రావలసిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందే విధంగా కృషి చేస్తానన్నారు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ను చార్మినార్ జోన్ లో కలపొద్దు

### - శంషాబాద్ ను జోన్ ఏర్పాటు చేయాలి

### శంషాబాద్ మున్సిపాలిటీని జిహెచ్ఎంసిలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ అఖిలపక్ష సమావేశం



**రాజేంద్రనగర్,డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ ను చార్మినార్ జోన్ లో కలపొద్దు అని శంషాబాద్ మున్సిపాలిటీ అఖిలపక్షం నాయకులు పేర్కొన్నారు.
శంషాబాద్ మున్సిపాలిటీ జిహెచ్ఎంసి లో విలీనం చేయడానికి వ్యతిరేకిస్తూ కొనముల శ్రీనివాస్, మోహన్ రావు అధ్యక్షతన శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ఓ హోటల్లో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ అఖిలపక్ష సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాలు, మేధావులు, కొత్తగా మున్సిపాలిటీలో చేర్చిన గ్రామాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొని మాట్లాడారు. శంషాబాద్ మున్సిపాలిటీని జిహెచ్ఎంసి లో విలీనం చేయలేయాలను నిర్ణయాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ప్రజల అభిప్రాయం తీసుకోకుండా జిహెచ్ఎంసి లో ఎలా విలీనం చేస్తారన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ ఇప్పుడిప్పుడు అభివృద్ధి చెందుతుందని ఆ అభివృద్ధిని పూర్తిగా కుంటుపడే విధంగా జిహెచ్ఎంసి లో విలీనం చేయడం ఒక కుట్రే అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ఇంకా సమయం ఉండగా హఠాత్తుగా విలీనం చేయడం ప్రజలకు ఇబ్బందులు కలిగించడమే అన్నారు ముఖ్యంగా శంషాబాద్ ను చార్మినార్ జోన్ లో చేర్చాలని ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. వెంటనే చార్మినార్ జోన్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. శంషాబాద్ ను జోన్ గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. శంషాబాద్ మున్సిపాలిటీ 25 వార్డులు ఉన్నదానిలో మరో 6 గ్రామాలను కలిపి జిహెచ్ఎంసి లో విలీనం చేసి అందులో 2 డివిజన్లుగా విభజించడం ఎంతవరకు సమంజసమన్నారు. కనీసం 5 డివిజన్లుగా పునర్విభజించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జేఏసీగా ఏర్పడి పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తానని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో కొనుమొల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, రాజేందర్, మోహన్ రావు, మురళి గౌడ్, జై సింహ, రమేష్ ,పరమేశ్వరి, ప్రభాకర్, కృష్ణ, అశోక్ ,భాస్కర్, పరంధాములు, అర్జున్ రెడ్డి, రాచమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి పాత తాండ సర్పంచిగా నీలం మోహన్ నాయక్ గెలుపు

### - ఉప సర్పంచ్ గా లాల్ సింగ్ గెలుపు

**రాజేంద్రనగర్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)** గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదన్‌పల్లి పాత తాండ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నీలం మోహన్ నాయక్ గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికలలో తన సమీప అభ్యర్థి పై 25 ఓట్లతో నీలం మోహన్ నాయక్ ఘన విజయం సాధించారు. మదనపల్లి పాత తండా లో 8 వార్డు సభ్యులు ఉండగా అందులో 7 సభ్యులు నీలం మోహన్ నాయక్ ప్యానల్ కు చెందినవారు విజయం సాధించారు. దీంతో ఉప సర్పంచ్ గా లాల్ సింగ్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం కటపెట్టిన గ్రామ ప్రజలకు పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. శంషాబాద్ మండలం వైస్ ఎంపీపీ గా పని చేసిన సమయంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మాజీ జడ్పిటిసి నీరటి తన్వీరాజ్ సహకారంతో మదనపల్లి పాత తండాలో కోట్లాది రూపాయలు తీసుకువచ్చి సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సమస్య లేకుండా ఎంతో అభివృద్ధి చేశానన్నారు. జాతీయ రహదారి నుండి గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి వీధి దీపాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు దాదాపు గ్రామంలో సిసి రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు 90% పూర్తయ్యాయని, గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను అంచలంచెలుగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానన్నారు. గ్రామాన్ని పూర్తిగా మండలంలోని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానన్నారు.



# ఆహార లేబుల్‌ల శాస్త్రాన్ని వెల్లడించిన అనుభవ్ సప్రా

**ఖైరతాబాద్,డిసెంబర్12(ప్రజాజ్యోతి)** : క్రిస్పీ పకోరాల నుండి రుచికరమైన సమోసాల వరకు, భారతదేశం అంతటా వీధి ఆహారం ఒక భావోద్వేగం అని ఆహార విశ్లేషకులు ఫుడ్ వాక్స్ వ్యవస్థాపకుడు అనుభవ్ సప్రా అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపూర్ణంగా వేయించిన చిరుతిండి వెనుక నూనె యొక్క కనిపించని పాత్ర ఉందన్నారు. వీధి ఆహారంలో వంట నూనెల పాత్రను సులభతరం చేస్తూ తప్పుదారి పట్టించే ఆహార లేబుల్‌లపై ఉన్న గందరగోళాన్ని తొలిగించడమే లక్ష్యం అన్నారు

పామ్ ఆయిల్ యొక్క అధిక వేడి స్థిరత్వం, తటస్థ రుచి మరియు స్థిరమైన వేయించే పనితీరు భారతీయ స్నాక్స్ యొక్క సిగ్నేచర్ క్రిస్పనెస్‌ను అందించడంలో సహాయపడతాయన్నారు. పామాయిల్ సహజంగా కొలెస్ట్రాల్ రహితంగా ఉంటుంది, ఎందుకంటే కొలెస్ట్రాల్ జంతువుల ఆధారిత కొవ్వులలో మాత్రమే కనిపిస్తుంది. సమతుల్య ఆహారంలో భాగంగా వినియోగించినప్పుడు, పామాయిల్ రక్త కొలెస్ట్రాల్ స్థాయిలపై తటస్థ ప్రభావాన్ని చూపుతుంది. ఇందులో టోకోట్రియానాల్స్ అని పిలువబడే విటమిన్ ఈ సమ్మేళనాలు కూడా ఉన్నాయి, ఇవి వాటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలు మరియు సెల్యులార్ మరియు హృదయనాళ ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడంలో సంభావ్య



పాత్రకు గుర్తింపు పొందాయన్నారు. తినదగిన నూనె పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి చేస్తున్న విస్తృత ప్రయత్నాలను కూడా అనుభవ్ ప్రస్తావించారన్నారు.

# 2025లో ప్రజాదరణ పొందిన సినిమాలు, సీరీస్-25 లను ప్రకటించిన ఐఎండిబి




**హైదరాబాద్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)** : సినిమాలు, టివి, సెలెబ్రెటీల గురించి సమాచారం కొరకు ప్రపంచంలో పేరుగాంచిన, ప్రామాణికమైన మూలము, ఐఎండిబి-25లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఐఎండిబి వినియోగదారులలో ఆదరణ పొందిన 10 భారతీయ సినిమాలు, 10 సీరీస్ లను ప్రకటించినట్లు ఐఎండిబి ఇండియా హెడ్ యామిని పటోడియా నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ ఐఎండిబి సంవత్సరాంతపు జాబితాలు ప్రపంచవ్యాప్తంగా ఐఎండిబికు 250 మిలియన్లకు పైగా ఏది చూడాలి అని కనుగొనుటకు, నిర్ణయించుటకు ఐఎండిబిపై ఆధారపడే నెలవారి సందర్శకుల అసలైన పేజ్ వ్యూస్ పై ఆధారపడి ఉంటుందన్నారు. ఉత్తమ ప్రజాదరణ పొందిన 10 భారతీయ సినిమాల జాబితాలో సైయ్యారా, మహావతార్ నరసింహ, ఛావా, కాంతారా ఎ లెజెండ్ ఛాప్టర్-1, కూలీ, డ్రాగన్, సితారే జమీన్ పర్, దేవా, రెయిడ్-2, లోక చాప్టర్-1, అత్యంత ప్రజాదరణ పొందిన 10 భారతీయ సీరీస్ ది బాడ్స్ ఆఫ్ బాలీవుడ్, బ్లాక్ వారెంట్, పాతాళ్ లోక్ సీజన్-2, పంచాయత్ సీజన్-4, మండల మర్డర్స్, ఖాఫ్, స్పెషల్ ఓపిఎస్ సీజన్ -2, ఖాకీ ది బెంగాల్ చాప్టర్, ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్-3, క్రిమినల్ జస్టిస్ ఎ ఫ్యామిలీ మాటర్ లుగా ప్రకటించారు.

# సర్వం...సిద్ధం




## ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
## తలకొండపల్లిలో 32 సర్పంచ్ స్థానాలకు 3ఏకగ్రీవం
## 29 సర్పంచ్ స్థానాలకు 85మంది అభ్యర్థులు బరిలో
## 272వార్డు స్థానాలకు 49 వార్డులు ఏకగ్రీవం 223 స్థానాలలో 567మంది వార్డు సభ్యులుగా బరిలో

**తలకొండపల్లి డిసెంబరు12 (ప్రజాజ్యోతి):**
ఎల్లుండి జరగబోయే రెండోదశ ఎన్నికల పోలింగ్లో భాగంగా తలకొండపల్లి మండలంలో 32 గ్రామపంచాయతీలో జరిగే స్థానిక ఎన్నికల్లో భాగంగా 3 స్థానాలు ఏకగ్రీవం అ-య్యాయి. మిగిలిన 29 స్థానాలకు 85 మంది సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో నిలిచారు. మండలంలోని 272 వార్డు సభ్యుల స్థానాలకు 49 వార్డులు ఎకగ్రీవం కాగా 223 వార్డు సభ్యుల స్థానాలకు 567 మంది వార్డు సభ్యులుగా పోటీలో నిలిచారు. ఎల్లుండి జరగబోయే పోలింగ్లో సర్పంచుల స్థానాల్లో,వార్డులలో గెలిచేది ఎవరో నిలిచేదెవరో ఆసక్తిగా నెలకొంది. ఎవరికివారు వారి వ్యూహాత్మక చర్యలతో ఓటర్లను ఆకాంక్షించే పనిలో పడ్డారు. తలకొండపల్లి మండలంలో జరుగుతున్న ఈ ఆసక్తికర సర్పంచ్,వార్డుల స్థానాలలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ఎన్ని స్థానాలు కైవసం చేసుకుంటుందని సందిగ్ధం ప్రజల్లో అత్యంత ఆశా వాదాన్ని రేకెత్తిస్తుంది. కొన్ని గ్రామాలలో ఊహించని రీతిలో అనుకూలంగా కేటగిరి రాకపోవడంతో వార్డ్ మెంబర్గా పోటీ చేసి ఉప సర్పంచ్ పదవి దక్కించుకోవాలని సంకల్పంతో ఉప సర్పంచ్ ఆశావాదుల సైతం అత్యధిక మెజార్టీ సాధించాలనే సంకల్పంతో ఓటర్లను తమ వైపు తిప్పుకోవాలని కార్య చరణాలు పేరేపించడం జరుగుతుంది. ఎవరికీ వారే తమ కార్య చరణాలు రూపొందిస్తూ గెలుపు మాదే అనే ధీమాతో ప్రచారంలోకి సాగుతూ గ్రామ సర్పంచ్ పీఠం దక్కించుకోవాలని సర్పంచ్ అభ్యర్థులు మాత్రం ఊహించని రీతిలో తమ వ్యూహాత్మక మేనిఫెస్టోలు విడుదల చేస్తున్నారు. తుది తీర్పు ఎల్లుండి సాయంత్రం వరకు పాఠకులు వేచి చూడాల్సిన అవసరం ఉంది మిగిలేది ఎవరు గ్రామ పీఠం దక్కించుకునేది ఎవరు? అనే సందిగ్ధం మండల ప్రజల్లో అంతా ఇంతా కాకుండా అంచనాలకు నుంచి ప్రజలు కూడా ఊహించని రీతిలో ఎన్నికలు జరుగుతున్నట్లు సమాచారం..

# ప్రజల వినతులకు వెంటనే స్పందించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 12(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే. పి. వివేకానంద తన నివాసంలో ప్రజల నుండి వివిధ సమస్యలు, అభ్యర్థనలు స్వీకరించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, లైటింగ్ మరియు ఇతర సమస్యలను ఎమ్మెల్యే వివరించారు. ప్రతి సమస్యను శ్రద్ధగా విని, సంబంధిత శాఖల అధికారులను వెంటనే సంప్రదించి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రాధాన్యమని, ఇలాంటి ప్రజా వినతుల కార్యక్రమాలు నియమితంగా కొనసాగుతాయని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే తాము జరుపుకునే శుభకార్యాలకు ఎమ్మెల్యే రావాల్సిందిగా ఆహ్వాన పత్రికలు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఏకగ్రీవ కాంగ్రెస్ సర్పంచ్‌కు నియామక పత్రం అందజేత



**తలకొండపల్లి డిసెంబరు12 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని కొరింతకుంట గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గ్రామంలో ఎస్టీ మహిళ కేటగిరీ అయింది. దీంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అన్ని వర్గాల సమష్టితో ప్రజల కోరిక మేరకు మూడవత్ సరోజ రవీందర్ ను కొరింతకుంట ఏకగ్రీవ సర్పంచ్ ఎన్నుకోవడం జరిగింది. అలాగే కొరింతకుంట తాండాలో ఉప సర్పంచ్ నరసింహాలుతో పాటు వార్డు సభ్యులు మూడవత్ స్వాతి,మూడవత్ బాలు,మూడవత్ బీమా రాత్లావత్ శోభ,లక్ష్య,కుమార్,రమేష్‌లువార్డు సభ్యులుగా ఏకగ్రీవం అయ్యారు. ఈ సందర్భంగా శు క్రవారం ఎన్నికల అధికారి వారికి నియామక పత్రాలను అందజేయడం జరిగింది..

# నట్స్ కుకీలను విడుదల చేసిన సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్




**హైదరాబాద్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)** : సన్‌ఫీస్ట్ వారి సరికొత్త ఆఫరింగ్ గా మామ్స్ మ్యాజిక్ ఘీ రోస్టెడ్ నట్స్ కుకీ లు నిలుస్తాయని ఐటీసీ లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్ బిస్కెట్లు, కన్ఫెక్షన్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కవితా చతుర్వేది అన్నారు. ఈ విడుదలతో, ఈ బ్రాండ్ వినియోగదారులను నెయ్యిలో వేయించిన నట్స్ కుకీల యొక్క అద్వితీయమైన రుచిని తిరిగి కనుగొనమని ఆహ్వానిస్తుందని తెలిపారు. ఇందులో జీడిపప్పులు మాత్రమే కాకుండా బాదం కూడా ఉంటుందని, అమ్మ ఇష్టపడే విధంగా తయారు చేయబడిందన్నారు. తరతరాలుగా, తల్లులు ఒక సాధారణ సత్యాన్ని పరిపూర్ణంగా అర్థం చేసుకున్నారు. నెయ్యిలో గింజలను వేయించడం వల్ల రుచి కంటే లోతైనది బయట పడుతుందన్నారు. కొత్త చిత్రం గురించి ఓగిల్వీ సౌత్ చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ పునీత్ కపూర్ మాట్లాడుతూ ఇది ఒక ఆత్మీయమైన, ఆకర్షించే సువాసనను విడుదల చేస్తుందని అన్నారు. అది తాకిన ప్రతిదానిలోనూ పూర్తి రుచిని బయటకు తెస్తుందని అన్నారు.